# నవభారత నిర్మాతకు

# అక్షర నీరాజనం





## ● జ్ఞానభూమిలో పీవీకి ప్రముఖుల ఘన నివాళి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,(పి.సైదులు),డిసెంబర్23:** దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించి ఆధునిక భారతదేశానికి పునాదులు వేసిన బహుభాషా కోవిదుడు, మాజీ ప్రధాని, భారత రత్న పీవీ నరసింహారావు 21వ వర్ధంతి వేడుకలు హైదరాబాద్‌లోని జ్ఞానభూమి (పీవీ ఘాట్) వద్ద అత్యంత ఘనంగా జరిగాయి. మంగళవారం రాజకీయ, సామాజిక, పత్రికా రంగాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చి పీవీ స్మృతి చిహ్నం వద్ద పుష్పాంజలి ఘటించారు. **భారత రత్న పీవీ ఆశయాలే స్ఫూర్తి:** పీవీ తనయుడు పీవీ ప్రభాకర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని తన తండ్రికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పీవీ ప్రవేశపెట్టిన సంస్కరణల ఫలాలను నేడు దేశం అనుభవిస్తోందని అన్నారు. ఆయన చూపిన బాట నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. **పత్రికా రంగ ప్రముఖుల శ్రద్ధాంజలి:** ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తనుగుల జితేందర్ రావు తో కలిసి 'తొలి అక్షరం' జాతీయ దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు పాల్గొని పీవీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు పీవీ అని వారు కొనియాడారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా సాహిత్యం, జర్నలిజం, సంస్కరణల పట్ల ఆయనకున్న మక్కువను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.